క్లుప్తంగా

బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఈఓ



వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆదోని సెంట్రల్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న జి. వెంకటరామిరెడ్డి డిప్యూటీ ఈఓ (ఎఫ్‌ఏసీ)గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. 1989లో చిత్తూరు జిల్లా కుప్పం ప్రభుత్వ పాఠశాలలో స్కూలు అసిస్టెంట్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. 2009లో హెచ్‌ఎంగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లా వాములపాడు ప్రభుత్వ పాఠశాలలో పని చేశారు.2023లో జరిగిన సాధారణ బదిలీల్లో ఆదోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన సుకుమార్ ఒక ఎయిడెడ్ పాఠశాల తనిఖీ సమయంలో ఏసీబీకి పట్టుబడడంతో అరు నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉండింది. వెంకటరామిరెడ్డిని ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

నేడు సామాజిక తనిఖీ బహిరంగ సభ

కోసిగి: స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయ ఆవరణలో శనివారంసామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఏపీఓ జయరాం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు మండలంలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులకు గానూ గత నెల 14 నుంచి 27వ తేదీ వరకు సోషల్ ఆడిట్ చేపట్టారన్నారు. తనిఖీలో వెల్లడైన అంశాలను బహిరంగ సమావేశంలో వెల్లడించనున్నారని, ఇందుకు జిల్లా అధికారులు హాజరు కానున్నట్లు చెప్పారు. వివిధ గ్రామాల్లోని కూలీలు, మేటీలు, ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్స్, హాజరు కావాలని కోరారు.

పురాతన కట్టడాలను రక్షించండి

ఆదోనిరూరల్: వారసత్వ సంపదలైన పురాతన కట్టడాలకు రక్షణ కల్పించాలని బీజేపీ అసెంబ్లీ కో–కన్వీనర్ నాగరాజుగౌడ్ కోరారు. శుక్రవారం ఈ మేరకు సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వారసత్వ కట్టడాలను భావితరాలకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆదోని పట్టణం, కొండశివారు ప్రాంతాల్లో శతాబ్దాల కాలంనాటి పురాతన కట్టడాలను కొందరు ప్రభుత్వం అనుమతులు లేకుండా మరమ్మతులు చేస్తూ నాటి గుర్తులను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ సీతారామయ్య

మంత్రాలయం : స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య శుక్రవారం వార్షిక తనిఖీ చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్టేషన్‌లోని పలు రికార్డులు పరిశీలించారు. సివిల్, క్రిమినల్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. కేసుల పరిష్కారం దిశగా స్థానిక సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు చేస్తున్న కృషిని అభినందించారు. సమస్యాత్మక గ్రామాలపై నిఘా, రాత్రి బస తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

పత్తి యంత్రంలో పడి వ్యక్తికి గాయాలు

ఆదోనిఅర్బన్: పట్టణ శివారు ఆలూరు రోడ్డులోనున్న ఓ పత్తి పరిశ్రమలో ప్రమాదవశాత్తు యంత్రంలో పడి దివాకర్‌రెడ్డి కాలనీకి చెందిన మహబూబ్‌బాషాకు శుక్రవారం తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి కార్మికులు ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారని ఆస్పత్రి వైద్య సిబ్బంది తెలిపారు.

జాతీయ ఖోఖో జట్టుకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆదోనిరూరల్: మండలంలోని ధణాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కె.అంజలి నేషనల్ సబ్ జూనియర్ ఖోఖో జట్టుకు ఎంపికైందని హెచ్‌ఎం అరళమ్మ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే పాఠశాల తరపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న సాయిరామ్, మహేష్, విశాలాక్షి, వైష్ణవిని అభినందించారు క్రీడాకారిణి అంజలి తండ్రి బసవరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వాణికుమార్, భవానీ, చంద్రయ్య, రామన్న, మోహన్‌రెడ్డి, పీడీ చెన్న బసప్ప పాల్గొన్నారు.



5వ వార్డులో సంక్షేమ పథకాల బోర్డును ఏర్పాటు చేసిన దృశ్యం



మరళిలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



గుడికంబాలిలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం

ఆదోనిటౌన్: సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆయననే గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు దేవా, చైర్‌పర్సన్ బోయ శాంత, జేసీఎస్ కన్వీనర్లు ఫయాజ్, రఘునాథ్‌రెడ్డి, చలపతి పేర్కొన్నారు. శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5వ వార్డు ఎల్‌ఐజీ కాలనీ, 18వ వార్డు ఇందిరానగర్, ఎరుకల కాలనీ ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అభివృద్ధి ఫలాలతో ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డులను ప్రజల ముందు ఉంచారు. దేవా మాట్లాడుతూ జగనన్న పాలనలో రాష్ట్రంలో 52 శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. అయితే టీడీపీ హయాంలో కేవలం 45 శాతం మంది మాత్రమే పేదలు చదువుకునే వారన్నారు. ఇందుకు కారణంగా.. జగనన్న బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్చారని, సకల సౌకర్యాలు కల్పించడం, ఇంగ్లిష్ మీడియం అమలుతో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. అలాగే పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలని ఇటీవల జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారన్నారు. అందుకోసమే రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి కావాలని చెప్పారు. నాయకులు తాయన్న, నాగరాజ్, సిద్ధ, విశ్వనాథ్, చిన్నా, వెంకటేష్, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ పాల్గొన్నారు.



జుమ్మాలదిన్నెలో వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెట్టనగౌడ

సంక్షేమ పథకాలే జగనన్న గెలిపిస్తాయి

కోసిగి: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రజలు మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే కోరుకుంటున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బెట్టన గౌడ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జుమ్మాలదిన్నె గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం చేపట్టారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. సచివాలయం కార్యాలయం చేరుకుని సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మెంబర్ బుళ్లి నరసింహులు, కాల్వ లక్ష్మయ్య, జుమ్మాలదిన్నె, గౌడుగల్లు గ్రామ నాయకులు తిమ్మారెడ్డి, నాగమ్మ, నీలకంఠ,, మహాదేవా, చిలకప్ప, ఉరుకుందప్ప పాల్గొన్నారు.

కౌతాళం: ప్రతిఒక్కరి సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కావాలని గుడికంబాలి సర్పంచ్ సిద్దేశ్, మరళి సర్పంచ్ మల్లయ్య, మండల సచివాలయాల కన్వీనర్ వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మరళి, గుడికంబాలి గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామ ప్రధాన కూడళ్లలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. గుడికంబాలిలో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. కార్యదర్శి అబ్దుల్‌కరీం, నాయకులు బసప్పగౌడ్, సోమశేఖర్‌గౌడ్, ఈశప్పగౌడ్, ముల్లా సుబాన్, బసప్ప, ఆనంద్, ఖాజా, మారెప్ప, షేక్షావలి, కిష్టప్ప పాల్గొన్నారు.

ఘనంగా కలశ ప్రతిష్ఠోత్సవం



గంగమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు

మంత్రాలయం: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తుంగభద్ర నది ఒడ్డున వెలసిన గంగమ్మ ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠోత్సవం శుక్రవారం ఘనంగాగా జరిగింది. బెస్త సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయంలో పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు, టీటీడీ బోర్డు పాలక మండలి సభ్యుడు వై.సీతారామిరెడ్డి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం వన భోజనాలు నిర్వహించారు. సర్పంచు తెల్లబండ్ల భీమయ్య, మఠం అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తుల హల్‌చల్

ఆలూరు రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు హల్‌చల్ చేశారు. తెల్లవారుజామున 3 గంటలకు పది మంది గుర్తు తెలియని వ్యక్తులు తిరుగుతుండగా కాలనీ వాసులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చే లోపు వారు అక్కడినుంచి పరారయ్యారు. తర్వాత తిరిగివచ్చి కాలనీ వాసులపై గాజు సీసాలు, రాళ్లు రువ్వడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఆలూరు సీఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా.. వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో గస్తీ ముమ్మరం చేశామన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

ఆదోనిరూరల్: ఈ నెల 2, 3వ తేదీల్లో జరిగే స్పెషల్ క్యాంపెయినింగ్‌ను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్పెషల్ సమ్మర్ రివిజన్–2024లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గంలోని 256 పోలింగ్ బూత్ కేంద్రాల్లో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, అధికారులు అందుబాటులో ఉండి 2024 జనవరి 1 నాటికి 18ఏళ్లు నిండే వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే.. ఫొటో సిమ్లారీ ఎంట్రీస్ మరియు డెమో గ్రాఫికల్లీ ఎంట్రీస్, రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండే వారు నోటీస్ ద్వారా ఎక్కడ ఓటు వినియోగించుకుంటారో వివరాలు తీసుకుని ఒక చోట మాత్రమే ఓటు హక్కు వినియోగించేటట్లు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఓటర్ కార్డులో పేరు, చిరునామా, లింగం తదితర తప్పులు ఉంటే వాటిని సరి చేసుకోవచ్చన్నారు. ఇటీవల ఫారం 6,7, 8 దరఖాస్తు చేసుకున్న వారు తమ స్టేటస్ తెలుసుకోవచ్చని చెప్పారు.



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్

ఓటరు నమోదుకు చివరి అవకాశం..

కౌతాళం: శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని, ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం చివరి అవకాశం ఇచ్చిందని యువకులు, నమోదు చేసుకోని వారు సద్వినియో గం చేసుకోవాలని తహసీల్దారు రామేశ్వర్‌రెడ్డి కోరా రు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెండు రోజులు పోలింగ్ బూత్‌ల్లో బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని, జాబితాలో తమ పేర్లు లేకపోతే నమోదు చేసుకోవాలని చెప్పారు.

కోసిగి: ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో, తప్పులను సరిచేసుకోవాలని తహసీల్దార్ రుద్రగౌడ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ లెవెల్ ఆఫీసర్స్ అందుబాటులో ఉంటారని చెప్పారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

ఆదోనిరూరల్: ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని, గడప గడపకు మన ప్రభుత్వంతో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చేసుకుందామని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జి.హొసళ్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నవరత్నాలు ప్రజలకు అందుతున్నాయా, వలంటీర్ల పనితీరు, పాలన గురించి ఆరా తీశారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకుందామని కోరారు. పథకాలు, అభివృద్ధి కొనసాగేందుకు సీఎం వైఎస్ జగన్ ఎంతో అవసరమని చెప్పారు. టీడీపీ మాయ మాటలు నమ్మి కష్టాలు కొనితెచ్చుకోవద్దన్నారు. గతంలో వారి పాలన ఎలా ఉండిందో మనందరికీ అనుభవమేనని, మళ్లీ ఇబ్బందులు పెట్టే పాలనను కోరుకోవద్దన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, ఎంపీడీఓ గీతావాణి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రమేష్, హౌసింగ్ బోర్డు అధికారి తిప్పన్న, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వీరశైవ లింగాయతీ డైరెక్టర్ దేవిశెట్టి మంజుల, మండల గౌరవాధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రేణుక, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీలక్ష్మి, మండలాధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, కల్వపల్లి పాల్గొన్నారు.



జి.హొసళ్లిలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ఆదోనిటౌన్: కుల, మత రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువనేత మనోజ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు పొందాలంటే ఎన్నో వ్యయప్రయాసాలు, నాయకులు, అధికారుల చుట్టూ తిరిగే దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం ప్రజాసంక్షేమం కోసం జగనన్న వలంటీర్, వార్డు, గ్రామ సచివాలయాల వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. శుక్రవారం పట్టణంలోని 6వ వార్డు ఎన్జీవోస్ కాలనీలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, సీనియర్ నాయకులు సన్ని, శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, దినేష్, తిమ్మారెడ్డి, దశరథరెడ్డి, ధనుంజయరెడ్డి, అశోక్, నరసింహులు, నాగేంద్ర, వార్డు ఇన్‌చార్జ్ రామకృష్ణారెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు తిమ్మారెడ్డి, చిరంజీవి, ప్రణీత్, రామకృష్ణ, అశోక్, భరత్, రాజు, నరసింహులు, నాగేంద్ర, అయ్యాళప్ప, తాయన్న, రామకృష్ణ, గంగాధర్, జిలేకాబీ పాల్గొన్నారు.



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న మనోజ్‌కుమార్‌రెడ్డి

తెల్లవారుజామునే పింఛన్ల పంపిణీ



ఆదోని షరాఫ్‌బజార్‌లో చాకలి నరసమ్మకు పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్ రేణుక

ఆదోనిటౌన్: తెల్లవారక ముందే వలంటీర్లు ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్ సొమ్మును శుక్రవారం లబ్ధిదారులకు అందించారు. మున్సిపాలిటీలో 42 వార్డుల పరిధిలో 17,184 మంది పింఛన్‌దారులు ఉండగా అందులో 91 శాతం మేర పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

చిప్పగిరి: ఈ నెల 15వ తేదీలోపు జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీఓ సీవీ కొండయ్య ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాల్లో ప్రతి రోజూ పురోగతి ఉండాలన్నారు. ఇంటి నిర్మాణ దశను బట్టి బిల్లులు సత్వరమే మంజూరుచేస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులను చైతన్యం చేసి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా కృషి చేయాలన్నారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కుల వివక్షను నిర్మూలిద్దాం

హొళగుంద: అంటరానితనం, కుల వివక్షను శాశ్వతంగా నిర్మూలిద్దామని హొళగుంద ఎస్‌ఐ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం రాత్రి సుళువాయి గ్రామంలో సివిల్ రైట్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. అంటరానితనం, అస్పృశ్యత, వివక్షత, రెండు గ్లాసుల పద్ధతి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కులాల పట్టింపులకు పోకుండా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని సూచించారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

ఆదోని సెంట్రల్: సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్‌రెడ్డి సూచించారు. అంగనవాడీ టీచర్లుగా పదోన్నతులు పొందిన మూకమ్మ, సుజాత,లక్ష్మీ, రాజేశ్వరి,మేరీ శుక్రవారం ఎమ్మెల్యే నుంచి మీదుగా పదోన్నతి ధ్రువ పత్రాలను శుక్రవారం అందుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని సాదాపురం, పాండవగల్లు. పెద్ద హరివాణం, సుల్తానాపురం, ఆరేకల్లు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు పదవీవిరమణ పొందటంతో అయాలుగా పనిచేస్తున్న వీరికి అర్హతలు ఉండడంతో టీచర్లుగా పదోన్నతి కల్పించినట్లు తెలిపారు. సీడీపీఓ నిర్మలాదేవి మాట్లాడుతూ నాడు నేడు కింద మండలంలోని 73 అంగన్‌వాడీ భవనాల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు.



ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న అంగనవాడీ వర్కర్స్

రూ.2.28లక్షల రికవరీకి ఆదేశం

కౌతాళం: ఉపాధి హామీ పథకంలో వివిధ పనులకు సంబంధించిన రికార్డులు చూపించక పోవడంతో రూ.2.28లక్షల రికవరీకి ఆదేశించామని డీఆర్‌డీఏ పీడీ సలీంబాషా తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2022–23కు సంబంధించి ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సమావేశాన్ని ఎంపీపీ అమరేష్ అధ్యక్షతన నిర్వహించారు. 15రోజుల నుంచి ఎస్‌ఆర్‌పీ మల్లికార్జున ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఉపాధి పనులపై నివేదిక తయారు చేశారు. శుక్రవారం జరిగిన బహిరంగ సభలో డీఆర్‌డీఏ ఏపీడీలు మాధవీలత, లోకేశ్, ఎంపీడీఓ సుబ్బారాజు ఆధ్వర్యంలో నివేదికలను చదవి వినిపించి అక్కడ జరిగిన పనుల వివరాలను వెల్లడించారు. మండలంలో మొత్తం 706 పనులు జరుగగా శాటికి రూ. 9.47కోట్లు ఖర్చు చేసినట్లు ఏపీఓ జుబేర్‌అహ్మద్ చెప్పారు. ఇందులో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద 653 పనులకు గాను రూ.6.89 కోట్లు, పంచాయతీరాజ్ కింద జరిగిన పనులు 49 గాను రూ.2.44కోట్లు, ఆర్‌డబ్ల్యూఎస్ కింద రూ.4.25లక్షలతో 4పనులు పూర్తి చేసినట్లు వివరించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పీడీ సలీంబాషా సూచించారు.స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం పొదుపు మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పొదుపు మహిళలు జీవనోపాధి కోసం తీసుకున్న రుణాలు, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలతో చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఉపాధి పొందాలన్నారు. రుణాలను సకాలంలో చెల్లిస్తూ జీవనోపాధి కొనసాగించాలని కోరారు.ఏపీడీ శ్రీధర్‌రావు, ఏసీ జరార్డ న్, ఏపీఎం రాజశేఖర్, సీసీలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ సలీంబాషా

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ శివనారాయణస్వామి

ఆదోని సెంట్రల్: ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజన్న తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి గోవిందరాజులు అధ్యక్షతన జరిగింది. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.అధ్యాపకులు పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధిని తరిమికొట్టాలని ఆదోని ఆర్ట్స్ కళాశాల వైస్ చైర్మెన్ విజయలక్ష్మి, కళాశాల కరస్పాండెంట్ దైవాదీనం రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

ఆదోనిఅర్బన్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ ప్రజలకు అవగాహన కల్పించారు. క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రసాద రావు, పట్టణాధ్యక్షుడు ధర్మారెడ్డి, ఈసీ మెంబర్లు ఓంప్రకాష్, డాక్టర్ ఉషారావు, వనపరాజు పాల్గొన్నారు.

కౌతాళం: అందరి సహకారంతో ఎయిడ్స్ రహిత సమాజన్ని స్థాపిద్దాం అని ప్రభుత్వ జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జూనియర్ కళశాలలో అవగాహన సదస్సు నిర్వహించి ర్యాలీ చేపట్టారు.

ఆదోనిరూరల్: మండల న్యాయసేవా అధికార ఆధ్వర్యంలో శుక్రవారం ప్యానల్ అడ్వకేట్స్‌తో ఆదోని ఆర్ట్స్ అండ్‌సైన్స్ కాలేజీలో ఎయిడ్స్‌డేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదోని బార్ అసోసియేషన్ ప్యానల్ అడ్వకేట్స్ సి.ఆనంద్, ఎం.వి. లోకేష్‌కుమార్, ఎం.విశ్వనాథ్, వీరేష్, నరేష్, రామాంజనేయులు, ఎయిడ్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాల్గొన్నారు. అలాగే.. ఎన్‌ఎసీవో, ఏపీఎస్‌ఏసీఎస్, డీఏపీసీయూ వారి సహకారంతో ఆర్‌డీపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డీఎస్పీ శివనారాయణస్వామి, సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ వేర్వేరుగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.



ర్యాలీ చేపట్టిన జూనియర్ కళాశాల విద్యార్థినులు



ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేద్దాం



బ్రోచర్లు విడుదల చేస్తున్న అధికారులు, ఎంపీపీ

కౌతాళం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్స్–2023ను విజయవంతం చేద్దామని ఎంపీపీ అమరేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌సాబ్, మండల ప్రత్యేక అధికారి ఆచార్యులు పేర్కొన్నారు. శుక్రవారం కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం ఎంపీడీఓ సుబ్బారాజు అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 15 నుంచి జరిగే క్రీడా పోటీల నిర్వహణకు సమష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం బ్రోచర్లను విడుదల చేశారు. సమావేశంలో కౌతాళం సర్పంచ్ పాల్‌దినకర్, ఎంఈఓ శోభరాణి, వైద్యాధికారులు ఇమ్మానియల్, శిరీషా, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఇమ్మానియేల్ పాల్గొన్నారు.